ప్రతి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
ఆదివారం 17 మార్చి 2024 : పేజీలు 9

## ప్రధాని మోడీ సారథ్యంలో భారతదేశం

# అన్ని రంగాల్లో అభివృద్ధి

**కొండాపూర్ మై హోమ్ భుజ్‌లో ఆత్మీయ సమావేశంలో చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి**






కొండాపూర్,మేజర్ న్యూస్ : ప్రధాని మోదీ సారధ్యంలో భారతదేశం అన్ని రం గాల్లో అభివృఎద్ధి చెందుతుందని చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం శేరిలింగంపల్లి నియోజ కవర్గం పరిధిలోని రాయదుర్గం మైహోం భుజాలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి బిజెపి ఇంచార్జి రవికుమార్ యాదవ్‌తో కలిసి కొండా విశ్వేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని దేశ గతిని మార్చిన ఘనత మోదీకే దక్కుతుందని, పేదరిక నిర్మూలనకు మోదీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని అన్నారు. ప్రజలలో మోదీ బలమైన నాయకత్వం పట్ల నమ్మకం ఏర్పడిందని అన్నారు. ఈ సారి 400 సీట్లు సాధించి అతి పెద్ద విజయాన్ని సొంతం చేసుకోబోతున్నామని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృూఎష్టిలో పెట్టుకొని మరొకసారి దేశంలో మోడీని, చేవెళ్ల పార్లమెంట్ లో భారతీయ జనతా పార్టీని గెలిపించడానికి తమ పూర్తి మద్దతు కావాలని కోరారు. అనంతరం రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సమస్యలు తీర్చడానికి మోడీ గ్యారెంటీ- చేవెళ్ల పార్లమెంట్ అభివృూఎద్ధికి విశ్వన్న షూరిటీ అని అన్నారు. ఈ సందర్భంగా కమ్యూ నిటీ వారు కొన్ని సమస్యలు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృూఎష్టికి తీసుకురాగా సానుకూ లంగా స్పం దించి సమస్యల పరి ష్కారం కోసం గెలిచిన వెంటనే స్పందించి ప రి ష్క రి స్తా వ ం ని ఆయన హామీ ఇచ్చా రు. ఈ కార్యక్ర మంలో నరసిం హ రాజు, పవన్, అరవింద్, సం తోష్, ప్రసాద్ ,పురు షోత్తం, అనిత రెడ్డి తదిత రులు పాల్గొన్నారు.

## పార్క్ పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే

కాప్రా, మేజర్ న్యూస్. చర్లపల్లి డివిజన్ ఈసి నగర్ లో శనివారం తెలంగాణ దశాబ్ది పార్క్ (జెన్ గార్డెన్ ) నిర్మాణ పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇలాంటి పార్కు లను కాలనీ వాసులు వినియోగించుకోవాలి అని ఆయన అన్నారు. కాలనీ వాసుల కోరిక మేరకు ఓపెన్ జిము కూడా ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.



## బైక్ ఇంజన్ ఆయిల్ గోదాంను

# సందర్శించిన కలెక్టర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టోలిచౌకి ఓల్డ్ బాంబే హై వే రోడ్డు యూసుఫ్ టేక్రీ పెట్రోల్ బంక్ వెనుకగల రోటెక్స్ బైక్ ఇంజన్ ఆయిల్ గోదాంను హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి శనివారం ఉదయం 6.00 గంటలకు సందర్శించారు. శుక్రవారం రాత్రి ఆయిల్ గోదాంలో జరిగిన అగ్ని ప్రమాదాన్ని ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు. ఆయిల్ గోదాంలో అగ్ని ప్రమాదం ఎలా జరిగిందని, ప్రమాదంలో ఆస్తి,ప్రాణ నష్టం ఏమైనా సంభవించిందా... తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగితెలుసుకున్నారు. ఆయిల్ గోదాంలో సకాలంలో మంటలను ఆర్పివేయడంతో ఎంతో కృషి చేసిన జల మండలి-అగ్ని మాపక దళ సిబ్బందిని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అగ్ని ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి తగిన నివేదికను సమర్పించాలని సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో,షేక్‌పేట్ మండల తహసిల్దార్‌లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సంఘటనలో జిల్లా కలెక్టరు వెంట సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో దశరథ్ సింగ్, బల్దియా ఈ.ఈ. వెంకట శేషయ్య,జల మండలి జనరల్ మేనేజర్ మహేందర్ నాయక్,షేక్‌పేట్ మండల తహసిల్దార్ అనితారెడ్డి,డిప్యూటీ తహసిల్దార్ ప్రదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎప్పటికీ సాయన్న కుటుంబం

# ప్రజాపక్షమే

- నివేదిత సాయన్న
- లాస్యనందితను గుర్తుచేసుకుని కన్నీటిపర్యంతమైన నివేదిత
- నివేదితకు గులాబీ శ్రేణుల సంపూర్ణ మద్దతు
- కార్యకర్తల అభీష్టం మేరకు బరిలో ఉంటానన్న నివేదిత
- ఉప ఎన్నిక ఏకగ్రీవానికి సహకరించాలని ఇతర పార్టీలకు విజ్ఞప్తి
- గులాబీ నేతలు, కార్యకర్తల అభీష్టం మేరకు



డిప్యూటి ఇంచార్జ్ మేజర్ న్యూస్; సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బరిలో ఉంటానని దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత సోదరి, బీఆర్ఎస్ సీనియర్ నాయ కురాలు నివేదిత స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గ ఉప ఎన్నిక ఏకగ్రీవం కావడానికి ఇతర పార్టీలు కూడా సహకరి ంచాలని కోరారు.

మిగతా 2లో

సూర్య

ఆదివారం
17 మార్చి 2024

## ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాము : కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ పార్టీ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈడి అధికారుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ బీఆర్ఎస్ పార్టీ అధినాయకత్వం పిలువు మేరకు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని షాపూర్ నగర్ చౌరస్తాలో శాంతీ యుతంగా నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, జగన్, నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు రఫీ, గోపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవితపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రేరేపిత కేసులపై సుప్రీం కోర్టులో కేసులు విచారణలో ఉండగానే ఈడి అధికారులు కుట్రపూరితంగా అరెస్ట్ చేయడం శోచనీయమని అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా మహిళా సాధికారత కోసం పోరాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడు తున్న మహిళా నాయకురాలిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజికవర్గ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న డిసిఎస్ఓ రమేష్







సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం నాంపల్లి ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లోని సివిల్ సప్లయ్ సర్కిల్-5 కార్యాలయంలో సివిల్ సప్లయ్ సర్కిల్ మెహిదీపట్నం,నాంపల్లి,చార్మినార్ సర్కిల్ ఏ.ఎస్.ఓ.ల సమక్షంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హైదరాబాద్ జిల్లా సివిల్ సప్లయ్ ఆఫీసర్ రమేష్ పాల్గొన్నారు. అనంతరం వినియోగదారులనుద్దేశించి మాట్లాడుతూ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంను ఆనాటి ప్రెసిడెంట్ జాన్ ఎఫ్. కెన్నడిచే ప్రేరణ పొందిందని, నాడు యు.ఎస్. కాంగ్రెస్‌కు మార్చి,15,1962న ప్రత్యేక సందేశాన్ని పంపించడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. నాడు అధికారికంగా వినియోగదారుల హక్కుల సమస్యను తెరమీదకు తెచ్చారని, ఆవిధంగా చేసిన మొదటి ప్రపంచ నాయకుడు జాన్ ఎఫ్. కెన్నడియే గొప్ప నాయకుడని,వినియోగదారుల ఉధ్యమ మొదట 1983లో మార్చి,15వ తేదికి తగిన గుర్తింపు వచ్చిందన్నారు. ప్రతి ఏటా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని జరుపుకోడానికి వినియోగదారులందరికి సంబంధించిన విభిన్న ఆందోళనలను పరిష్కరించే నిర్దిష్టమైన థీమ్ ఉందని ఆయన చెప్పారు. వినియోగదారులు, అంతర్జాతీయ ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ-2024 థీమ్ "ఫెయిర్ అండ్ రెస్పాన్సిబుల్ ఆల్ ఫర్ కన్స్యూమర్స్" అని పేర్కొనడం జరిగిందని,ప్రపంచ వినియోగదారుల న్యాయవాద ఉధ్యమం ప్రతి చోటా వినియోగదారులకు సరసమైన డిజిటల్ ఫైనాన్స్ కోసం పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఇదే రోజున వినియోగదారులకు అనుకూలంగా ప్రభుత్వ విధానాల్లో మార్పులు,వాటిని సాధించడానికి ,వినియోగదారులపట్ల కార్పొరేషన్ల ప్రవర్తనను సాధించడానికి ఆనేక ప్రచారాలు,కార్యకలాపాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. గత ఏడాది ఉత్పాదక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధస్సు) పురోగతులు,డిజిటల్ ప్రపంచాన్ని తుఫాను వేగంతో జరుగుతున్నాయని, మానవ సంభాషణలను అనుకరించేలా కనిపించే చాట్‌బాట్‌ల విడుదల జరిగిందన్నారు. మిలియన్ల మంది వినియోగదారులు ఇప్పటికే తమ రోజువారి జీవితంలో ఉత్పాదకపై కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తున్నారని, సాంకేతికత మనం పనిచేసే విధానంను సృష్టించడం, కమ్యూనికేట్ చేయడం, సమాచారాన్ని సేవకరించడం,మరిన్నింటిలో ఆపారమైన ప్రభావాన్ని చూపేలా సర్దుబాటు చేయడం జరిగిందన్నారు. దీన్ని సరిగ్గా ఉపయోగించినట్లయితే కృత్రి మేధస్సు వినియోగదారుల సంరక్షణతోపాటు తగిన పరిష్కార మార్గాన్ని మెరుగుపరుస్తుందన్నారు. అయినప్పటికీ, ఇది వినియోగదారుల భద్రత,డిజిటల్ ఫెయిర్‌నెస్‌కు కూడ తీవ్రమైన ప్రభావాలను కలిగి ఉంటుందని, వీపరీతమైన వేగంతో జరుగుతున్న పరిణామాలతో,న్యాయమైన ,బాధ్యతాయుతమైన భవిష్యత్తును నిర్ధారించడం ఎంతో అవసరమన్నారు. వినియోగదారుల రక్షణ చట్టం -1986 ప్రకారం వినియోగదారుడు పూర్తిగా లేక కొంతగాని ఏదైన వస్తువును డబ్బులు చెల్లించి,లేదా చెల్లించుటకు వాగ్దానంచేసి, లేక వాయిదాల పద్ధతిపై వస్తువులను,సేవలను కొనుగోలు చేసిన,కొనుగోలు చేయడానికి అంగీకరించిన వ్యక్తినే వినియోగదారుడు అని గుర్తిస్తారన్నారు. ఆలాంటి వ్యక్తి అనుమతితో ఆ వస్తువులను,సేవలను ఉపయోగించే వ్యక్తి,కూడ ఈ చట్టం కింద వినియోగదారుడుగానే పరిగణింపబడతారన్నారు. వినియోగదారుల పరిరక్షణ చట్టం-2019 ప్రకారం సాంకేతికతపై ఏక్కువగా ఆధారపడే పర్యావరణ వ్యవస్థలో ఉత్పత్తులు,సేవలను విక్రయించడం,పంపిణీ చేసే విధానంలో గణనీయమైన మార్పుల మధ్య 2019లో ఆధునాతన వెర్షన్‌ను ప్రారంభించేందుకు భారతదేశం మూడు దశాబ్దాల క్రితమే పాత వినియోగదారుల రక్షణ చట్టాన్ని (1986)రద్దు చేసిందని ఆయన గుర్తు చేశారు. కన్స్యూమర్ ప్రొటెక్షన్ యాక్ట్-2019 కింద కొత్త నిబంధనల్లో ప్రధానంగా ఈ-కామర్స్‌ను చేర్చడం,డైరెక్ట్ సెల్లింగ్,సెంట్రల్ కన్స్యూమర్ ప్రొటెక్షన్ ఆథారిటీ ఏర్పాటు,తప్పుదోవ పట్టించే ప్రకటనలకోసం కఠినమైన నిబంధనలను చేర్చిందని, ప్రొడక్ట్ లయబిలిటికి కఠినమైన నిబంధనలను చేర్చడం, పెక్యూనియరీ అధికార పరిధిలో మార్పులు,వివాదం పరిష్కానికి ఏక్కువ సౌలభ్యంను ఇచ్చిందన్నారు. వినియోగదారులు అవసరంమేరకు,అత్యవసర పరిస్తితుల్లోనే వస్తువులను కొనుగోలు చేయాలని, వస్తువులను కొనుగోలు చేసేటప్పుడు ఏమాత్రం తొందరపాటు పడవద్దన్నారు. ఒక వస్తువును కొనుగోలు చేసేటప్పుడు వాటి నాణ్యత, పరిమాణంను పూర్తిగా పరిశీలించాలని, దాని వారంటీ, రసీదునుకూడ తప్పకుండా తీసుకోవాలన్నారు. ఏలక్ట్రికల్ వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ఐ.ఎస్.ఐ.మార్కుగల వస్తువులపట్లనే అధిక శ్రద్ధను కనబర్చాలని, తిను పదార్ధాలు కొనుగోలు చేసేటప్పుడు ఆగ్ మార్క్ ఉండేవిధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాము కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏదైన లోపం ఉన్న లేదా వాటి సేవల్లో లోపం ఉన్న సంబంధిత షాప్ యాజమానిమీద పై అధికారులకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. వ్యాపారస్తులనుంచి తప్పని సరిగ్గా తాము కొనుగోలు చేసిన వాటికి రసీదు అడిగి తీసుకోవల్సి ఉంటుందని,వినియోగదారులు తాము కొనుగోలు చేసే వస్తువుల విషయంలో నాణ్యతపట్ల ఎంతో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాము కొనుగోలు చేసిన వస్తువుల్లో ఏదైన లోపం ఉంటే,కొనుగోలు చేసిన తేదినుంచి రెండు సంవత్సరాలలో సంబంధిత దుకాణం యాజమానిమీద ఫిర్యాదు చేయాలని, ఒకవేళ ఆలా కానిచో జిల్లా ఫోరంలో ఫిర్యాదు చేసినట్లయితే, రెండు సంవత్సరాల తర్వాతకూడ ఫిర్యాదు చేయవచ్చన్నారు. జిల్లా ఫోరం జారీ చేసిన ఉత్తర్వుచే క్షమించిన, అప్పీల్ పిటిషన్‌ను ఆర్డర్ పొందిన తేదినుంచి 30 రోజులలోపు స్టేట్ కమీషన్ ముందు దాఖలు చేయవచ్చని,స్టేట్ కమీషన్ జారీ చేసిన ఉత్తర్వు ద్వారా తగిన విచారణ, ఆప్పీల్ పిటిషన్ను ఆర్డర్ పొందిన తేదినుంచి 30 రోజులలోపు జాతీయ కమీషన్ ముందుకూడ దాఖలు చేసేందుకు తగిన వీలు ఉందన్నారు. జాతీయ కమీషన్ జారీ చేసిన ఉత్తర్వుద్వారా విచారణ, అప్పీల్ పిటిషన్‌ముందు దాఖలు చేయవచ్చని డి.ఎస్.ఓ. రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెహిదీపట్నం సర్కిల్ ఏ.ఎస్.ఓ. వేంకటేష్,నాంపల్లి ఎ.ఎస్.ఓ. ఇర్ఫాన్,చార్మినార్ ఏ.ఎస్.ఓ. ఆస్లాం,డి.టి.ఆశ్వాఖ్,ఇన్‌స్పెక్టర్ ఎం. శంకర్,మురాద్,సత్యనారాయణ,సంతోష్, ఇమ్రాన్,శ్రీనివాస్,రోహిత్, ఇమ్రాన్,ప్రసాద్,ఇన్‌స్పెక్టర్లు,పలువురు వినియోగదారులు పాల్గొన్నారు.

## ఎప్పటికీ సాయన్న కుటుంబం ప్రజాపక్షమే



**మొదటి పేజి తరువాయి :** దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత ఆశయసాధన కోసం క్రుషి చేస్తానని ఆమె ప్రతినబూనారు . ఈ మేరకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, అనితా ప్రభాకర్, నళిని కిరణ్, పాండు యాదవ్, భాగ్యశ్రీ శ్యాంకుమార్, లోకనాథం, పలు వార్డుల బీఆర్ఎస్ అధ్యక్షులు, పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, ఉద్యమ కారులు, స్వర్గీయ సాయన్న గారి అభిమానులు, దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత గారి అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత ఎమ్మెల్యే లాస్యనందిత నివాసం గులాబీశ్రేణులతో కిటకిటలాడింది. జోహార్ సాయన్న, జోహార్ లాస్యనందిత నినాదాలతో కార్యకర్తలు హోరెత్తించారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలు అరెస్ట్



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఎమ్మెల్సీ కవిత గారి అక్రమ అరెస్ట్ కి నిరసనగా టిఆర్ఎస్ పార్టీ బంద్ కి పిలువునిచ్చింది,దానికి కారణంగా ఈరోజు ఉదయం టిఆర్ఎస్ నాయకులు సతీష్,సత్యనారాయణ, మల్లేష్ గారిని ఇన్స్పెక్టర్ రాంగోపాల్ పేట్ వారి బృఎందం తో కలిసి ముందస్తు అరెస్ట్ చెయడం జరిగింది.

## శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించాలి : శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : భక్తి శ్రద్ధలతో స్వామి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని దూలపల్లి శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఈనెల 18న జరగనున్న స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి స్వామి వారి ఆశీస్సులు పొందాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి కల్యాణానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దూలపల్లి బిజెపి నాయకులు రమేష్, అశోక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి రైతుల దీక్షకు గద్దె విజయ్‌నేత సంఘీభావం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఅమరావతి కోసం రిలే దీక్ష చేస్తున్న రైతులకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, చంద్రబాబు యువసేన హైద్రాబాద్ కన్వీనర్ గద్దె విజయ్ నేత సంఘీభావం తెలిపారు. చంద్రబాబు యువసేన జాతీయ అధ్యక్షులు చెన్నోజు రఘుబాబు ఆధ్వర్యంలో గద్దె విజయ్‌నేత సహా పలువురు టీడీపి కార్యకర్తలు హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. అనంతరం గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు అమరావతి రైతుల దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా గద్దె విజయ్‌నేత మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం సైకో జగన్‌ను గద్దె దించి నిరంతరం ప్రజా సంక్షేమం కోసం పరితపించే చంద్రబాబునాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతి రాజధాని కోసం రైతులు ఉద్యమించినా సైకో జగన్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమైన విషయమన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభా కార్యక్రమంలో నల్లబోతుల శ్రీనివాస్, పి. సుబ్బారావులు పాల్గొని రాష్ట్ర రాజధాని కోసం రైతులు చేస్తున్న దీక్షకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి మద్దతు లభిస్తుందని, రాబోయే రోజుల్లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం అమరావతి రాజధాని కావడం ఖాయమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కార్పెంటర్ శ్రీనివాస్, కె. వి. రమణ, మల్లేశ్వర్‌రాఇవు, డి. షణ్ముఖ, ఆంజేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ స్లీప్ డే సందర్భంగా స్లీప్ కాన్సర్ట్ నిర్వహించిన సెంచురీ మ్యాట్రెస్




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఒక సంగీత కచేరీ సమయంలో ప్రేక్షకులను మధ్యలో నిద్రపోవాలని కోరినట్లు ఊహించుకోండి. సాంప్రదాయం నుండి వేగంగా నిష్క్రమించినప్పటికీ, స్లీప్ కాన్సర్ట్ లు ప్రపంచవ్యాప్తంగా బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. ఈ స్లీప్ కాన్సర్ట్ పాల్గొనేవారికి సుసంపన్నమైన మరియు పునరుజ్జీవింపజేసే నిద్ర అనుభవాన్ని అందించడానికి రూపొందించబడ్డాయి. అటువంటి కచేరీలలో, మంచి నిద్ర యొక్క ప్రాముఖ్యత మరియు వారి నిద్ర సమస్యలను అధిగమించడంలో ప్రజలకు సహాయపడేటప్పుడు మొత్తం శ్రేయస్సుపై దాని ప్రభావం గురించి అవగాహన పెంచే ప్రయత్నంలో, సెంచురీ మ్యాట్రెస్, భారతదేశం యొక్క స్లీప్ స్పెషలిస్ట్, దేశం యొక్క అతిపెద్ద క్యూలెస్ట్ స్లీప్ కాన్సర్ట్ను సగర్వంగా అందజేస్తుంది. బిగ్ ఎఫ్ఎం సహకారంతో మార్చి 15, 2024న వరల్డ్ స్లీప్ డే రోజున ఈవెంట్ నిర్వహించింది హాజరైనవారు స్వరం బ్యాండ్ యొక్క ట్యూన్లకు విశ్రాంతి తీసుకోవడానికి మరియు పునరుజ్జీవింప చేయడానికి ప్రత్యేకమైన అవకాశాన్ని కలిగి ఉంటారు, ఇది లోతైన విశ్రాంతిని కలిగించడానికి మరియు మెరుగైన నిద్రను ప్రోత్సహించడానికి ప్రత్యేకంగా రూపొందించబడింది. సెంచురీ మ్యాట్రెస్ యొక్క సోషల్ మీడియా హ్యాండిల్స్లో స్లీప్ కాన్సర్ట్ ప్రత్యక్ష ప్రసారం చేయబడుతుంది, దీని ద్వారా ఎక్కువ మంది ప్రేక్షకులు తమ ఇళ్లలోని సౌకర్యవంతమైన అనుభవంలో పాల్గొనేందుకు వీలు కల్పిస్తుంది. సుసంపన్నమైన సాంస్కృఎతిక వారసత్వానికి పేరుగాంచిన హైదరాబాదులో ఆతిథ్యం ఇవ్వబడిన ఈ కార్యక్రమంలో మునుపెన్నడూ లేని విధంగా వందలాది మంది ప్రజలు అనుభూతిని పొందారు

ఈ రకమైన స్లీప్ ఈవెంట్ మన మొత్తం శ్రేయస్సు కోసం నిద్ర యొక్క అత్యంత ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది. సంగీతం, విశ్రాంతి మరియు నిపుణుల అంతర్దృఎష్టులను ఏకీకృఎతం చేయడం ద్వారా, ప్రత్యేకమైన అనుభవాన్ని అందించడమే కాకుండా, జీవితాల్లో నాణ్యమైన నిద్ర పోషించే కీలక పాత్రపై దృఎష్టి సారిస్తారు . దేశవ్యాప్తంగా నిద్రకు ప్రాధాన్యత ఇవ్వడానికి మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించడానికి మేము ఈ ప్రయాణాన్ని ప్రారంభించాము మాతో చేరండి. అని – విజయ్ కుమార్ మిక్కిలినేని, జి.ఎం. మార్కెటింగ్, సెంచురీ మ్యాట్రెస్ అన్నారు.

# చేవెళ్ల లోక్‌సభ గెలుపే లక్ష్యంగా పని చేయాలి




### - మొయినాబాద్ కార్యకర్తల సమావేశంలో కొండా విశ్వేశ్వర రెడ్డి

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌ఃచేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గం గెలుపే లక్ష్యంగా పని చేయాలని భారతీయ జనతా పార్టీ చేవెళ్ళ లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డిపార్టీ కార్యకర్తలకు సూచించారు. మొయినాబాద్ లోని కంజర్ల కన్వెన్షన్ సెంటర్‌లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపునకు యువత, ఏబీవీపీ కార్యకర్తల సేవలు అవసరమన్నారు. సీనియర్ నాయకులతో సమన్వయం చేసుకొని కింది స్థాయిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృఎషి చేయాలన్నారు.ఇంతకుముందు గెలుస్తామా? లేదా? అనే సందేహం ఉండేదన్నారు. ఇప్పుడు అది లేదన్నారు. చేవెళ్ళ నియోజకవర్గంలో తప్పకుండా గెలుస్తామన్న నమ్మకం ఉందన్నారు. దీనికి అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో జరుగుతున్న అభివృఎద్ధి పనులను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎన్నికలు అయ్యేంత వరకు ప్రతి కార్యకర్త పార్టీ కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.ఇక బాధ్యత మొత్తం బూత్ కమిటీ అధ్యక్షులు కార్యకర్తల పైనే ఉంది అభ్యర్థిత్వం ఖరారు కాకముందుకే ఎన్నికల ప్రచారం మొదలుపెట్టినం. భజన మండలి పోటీలు గీతా య జ్ఞం,క్రికెట్ టోర్నమెంట్లు, వాలీబాల్ టోర్నమెంట్లు ,అయోధ్య నుంచి తెచ్చిన ప్రసాదం పంపిణీ,కూరగాయల సంచులు ఇతర కార్యక్రమాలు చేపట్టిన.నేను తిరిగినట్టు ఇప్పటివరకు ఎంపీ కూడా తిరగలేదు. కాంగ్రెస్ పార్టీకి టిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే దొరకడం లేదు పక్క పార్టీల వైపు చూస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా గెలువు భారతీయ జనతా పార్టీదే అని అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రెడ్డి, పూర్వ అధ్యక్షులు మల్లారెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, డాక్టర్ ప్రేమ్ రాజ్, కడారి జంగయ్య యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చి రెడ్డి, సుచరిత రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, శ్రీధర్ మరియు ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంక్‌ను వెంటనే కూల్చి వేయాలి

### కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃశిథిలావస్థకు చేరుకొని ప్రమాదకరంగా మారిన మంచినీటి ట్యాంక్‌ను వెంటనే కూల్చి వేయాలని ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్‌రెడ్డి రాంరెడ్డి సంభందిత అధికారులకు తెలిపారు. కొత్తపేట న్యూ మారుతీనగర్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో ఉన్న 30 సంవత్సరాల క్రితం నాటి మంచినీటి ట్యాంక్ వాడుకలో లేక పోవడం వల్ల శిథిలావస్తకు చేరుకుందని, గత 20 సంవత్సరాలుగా వాడుకలో లేకపోవడంతో దేవాలయ ప్రాంగణంలో ప్రమాదకరంగా మారిందని దేవాలయం నిర్వాహకులు మల్‌రెడ్డి రాంరెడ్డి దృష్టికి తీసుకురావడంతో శనివారం ఆయన ఆ ప్రాంతాన్ని సందర్శించి ట్యాంక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్యాంక్ పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని దీనిని కూల్చి వేయని పక్షంలో పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉందని, ఈ విషయంపై గతంలో జలమండలి ఎండి సుదర్శన్‌రెడ్డికి విజ్ఞప్తి చేశామన్నారు. ప్రమాదకరంగా మారిన ట్యాంక్‌ను కూల్చి వేయని పక్షంలో మరోసారి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి శిథిలావస్థలో ఉన్న ట్యాంక్‌ను కూల్చి వేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతామన్నారు. ఈ కార్యక్రమంక కాలనీ అధ్యక్షులు కె. మల్లేశం, సెక్రటరీ కామేశ్వర్‌రావు, దేవాలయం వైస్ చైర్మన్ వి. మురళీధర్‌రావు, పి.



గోపాలక్రిష్ణమూర్తి, కృష్ణమూర్తి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్‌రెడ్డి, మంజులారెడ్డి, బాబు, శరత్‌కుమార్, సంతోష్, శివ తదితరులు పాల్గొన్నారు.

# కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో డిఫెన్స్ కాలనీ 85 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ పనులను బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి ముఖ్యఅతిధిగా విచ్చేసి భూమి పూజ చేసి కమ్యూనిటీ హాల్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...చంపాపేట్ డివిజన్ డిఫెన్స్ కాలనీ ప్రజలకు కమ్యూనిటీ హాల్ ఎంతో ప్రయోజకరంగా ఉంటుందని, కమ్యూనిటీ హాల్ నిర్మాణంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ, నాణ్యతలో లోటుపాట్లు లేకుండా నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. త్వరలోనే చంపాపేట్ డివిజన్ బస్తీల్లో కాలనీలో మిగిలి ఉన్న సిసి రోడ్ నిర్మాణ పనులు వేయిస్తామని తెలిపారు. మిగిలిన పనులను కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. డివిజన్ లో అన్ని కాలనీ లలో , బస్తీలలో కమ్యూనిటీ హాల్ లను నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కాలనీవాసులు కే.వెంకట్ రెడ్డి, కే.రామ, సురేందర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, ప్రభాకర్ రావు, వెంకటేశ్వరరావు, వై.వి రెడ్డి, జనార్దన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, బెనర్జీ, ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి మరియు బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత అరెస్టు అప్రజాస్వామికం

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కవిత అరెస్టు అప్రజాస్వామికం, అక్రమం, అనైతికం అని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవితను ఈడి అధికారులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పిలుపు మేరకు షాపూర్ నగర్ ఉషోదయ టవర్స్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవితపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రేరేపిత కేసులపై సుప్రీం కోర్టులో కేసులు విచారణలో ఉండగానే ఈడి అధికారులు కుట్రపూరితంగా అరెస్ట్ చేయడం శోచనీయమని అన్నారు. ప్రజాస్వామ్య యుతంగా మహిళా సాధికారత కోసం పోరాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్న మహిళా నాయకురాలిని అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, అనుబంధ కమిటీల సభ్యులు, కుత్బుల్లాపూర్ నియోజిక వర్గం ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, పార్టీ నాయకులు, ఉద్యమకారులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు సరికాదు

## రానున్న రోజుల్లో బిజెపి భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ కవిత ఆరెస్టు సరికాదని , ముమ్మాటికి రాజకీయ కక్షేనని ఎమ్మెల్సీ దయానంద గుప్తా అన్నారు. ఎల్.బి.నగర్ చౌరస్తాలో శనివారం నియోజకవర్గ పరిధిలోని భారస నాయకులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసు సుప్రీంకోర్టులో పెండింగులో ఉండగా,ఈడి కుట్రపూరితంగా అరెస్టు చేయడం రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నారు.రాజకీయంగా కేసీఆర్ ని ఎదుర్కొనే ధైర్యం లేక మహిళా నేత కవిత అరెస్టు చేయడం జరిగిందన్నారు.అరెస్టులతో బిజెపి బెదిరింపు చర్యలను ప్రజలు గమనిస్తునే ఉన్నారని,రాబోయే రోజుల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు,ఉద్యమకారులు,పలు విభాగాల కమిటీ ఛైర్మన్లు,సీనియర్ నాయకులు,పలు డివిజన్ల తాజా మరియు మాజీ అధ్యక్షులు,అధ్యక్షురాళ్లు,పలు విభాగాల కమిటీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,పలు విభాగాల తాజా మరియు మాజీ కమిటీ ధర్మకర్తలు,మహిళలు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం

- కేంద్రం బీఆర్ఎస్‌పై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది : అధ్యక్షులు కొండల్ ముదిరాజ్
- అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలి
- అధిష్టానం పిలుపిచ్చిన నిరసనలకు దూరంగా ప్రజాప్రతినిధులు
- మోడికి వ్యతిరేకంగా నినాదాలు చేసిన ఉద్యమకారులు, నాయకులు



జవహర్ నగర్ , మేజర్‌న్యూస్ః ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితను అక్రమ అరెస్టుకు నిరసిస్తూ జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈమేరకు జవహర్‌నగర్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో బాలాజీనగర్‌లోని బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రాం సర్కిల్లో ప్రధాని నరేంద్ర మోడి దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రధానరహదారిపై బైటాయించి మోదీ డౌన్ డౌన్ అంటూ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్‌పై కక్షపూరితంగా వ్యవహరిస్తోందని కొడల్‌ముదిరాజ్ మండిపడ్డారు. కవితను మహిళ అని చూడకుండా రాత్రి సమయంలో అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రధాని మోదీ హైదరాబాద్‌కు వచ్చిన సమయంలో కవితను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వెయ్యి మంది మోదీలు వచ్చిన భయపడేదిలేదన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన ఎమ్మెల్సీ కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే అక్రమ అరెస్టుపై ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ మేక లలితయాదవ్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిన్నోజు సుధాకర్‌చారి, ప్రధాన కార్యదర్శి రెడ్డిశెట్టి మహేష్, సీనియర్ నాయకులు ఆలూరి రాజశేఖర్, జిట్ట శ్రీనివాస్‌రెడ్డి, బండకింది ప్రసాద్‌గౌడ్, కుమ్మరి నర్సింహ, నర్సింహయాదవ్, సోమ సత్యనారయణ, రమేష్‌చారి, మారోజు రమేష్‌చారి, పూజారి రాజు, మెకానిక్ శ్రీనివాస్, బాలస్వామి, లింగోజి, పంతంగి సిద్దులు, సింగన్న బాలరాజ్‌పటేల్, ఖాసీం, భూమా పౌల్, జక్కుల భాస్కర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**నిరసనకు దూరంగా బీఆర్ఎస్ కార్పొరేటర్లు ...** ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేశారని నిరసన కార్యక్రమాల్లో పాల్గోనాలని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పిలుపునిచ్చిన జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రజా ప్రతినిధులు దూరంగా ఉన్నారు. బీఆర్ఎస్‌లోనే కొనసాగుతున్న మేయర్‌తో పాటు అమె వర్గం కొందరు కార్పొరేటర్లు దర్నాలో పాల్గోనకపోవ డం చర్చనియాంశమైంది.

# ఇంటింటికి గార్బేజ్ కవర్ల పంపిణీ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ డివిజన్ లోనీ బగ్గీ ఖానా మరియు స్ట్రీట్ నెంబర్ 8 లో మజీద్ వద్ద గార్బేజ్ కవర్లను పంపిణీ చేశారు. బస్తీ వాసులంతా గార్బేజ్ ను కవర్ల లోనే వెయ్యాలని విజ్ఞప్తి చేశారు. దీనికి పెద్దలు బస్తీ వాసులను చైతన్య పరచాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులతో స్థానికులు చేతులు కలిపితేనే స్వచ్ఛ నగర నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. స్వచ్ఛతలో హిమాయత్ నగర్ డివిజన్ ను గ్రేటర్ లో అగ్రస్థానంలో నిరూపాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, మహేష్, అనీష్, జగదీష్, ఎస్ఎఫ్ఏ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్ న్యూస్.. కేంద్ర ప్రభుత్వ సంస్థ ఈడి మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా భారత రాష్ట్ర సమితి పిలుపుమేరకు డాక్టర్ ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కాస మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాధిక చౌరస్తా లో శని వారం కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ , ఇడి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు , రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి పెద్దాపురం కుమార్ స్వామి, బేతాళ బాలరాజు, కందుల లక్ష్మీనారాయణ, షేర్ మనెమ్మ, కైప శిరీష రెడ్డి, రహీం, సత్యనారాయణ, ఆనంద్ చారి, సింగారపు రాజు, మాట్లగిరి ఉట్ల మొగులయ్య, గుమ్మడి రాజు యాకయ్య, గడ్డం శీను, గోలి శీను, పంతులు నరసింహ, రమాదేవి, సత్తమ్మ, ప్రకాష్, ఉపేందర్, దుర్గ, సరిత, రాజి రెడ్డి, భాస్కర్, వేణు, పరంధామయ్య, భూపతి రెడ్డి , సాయి లోక్ ప్రకాష్, పిట్టల రాజు, చిన్నా రావు, హరినాథ్ రెడ్డి,ఉపేందర్, చిన్న యాదవ్ , పార్టీ కార్యకర్తలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చేవెళ్ళ లోక్‌సభ బరిలో సూర్య ప్రకాశ్ రెడ్డి



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : రానున్న లోక్సభ ఎన్నికల్లో చేవెళ్ల స్థానం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ప్రజలు ఆశీర్వదిస్తే వారి ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని సివిల్ ఇంజనీర్ ఈసరి సూర్య ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన విద్య, ఆరోగ్య భీమ, సత్వర న్యాయం, అవినీతి నిర్మూలన, రాజకీయ సంస్కరణలు, అధునాతన గ్రామాల అభివృఎద్ధి అనే ముఖ్యమైన భరోసతో ఈ ఎన్నికల్లో ప్రజలకు ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహేశ్వరం నియోజకవర్గం నుంచి పల్లకి గుర్తుతో పోటీ చేసి వెయ్యి ఓట్లు సాధించానని తెలిపారు. ప్రజల ఆశీర్వాదంతో ఐదో స్థానంలో నిలిపినట్లు వెల్లడించారు. వనరులను సద్వినియోగం చేసుకోవడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని అన్నారు. ఎటువంటి వనరులు లేని చిన్న చిన్న దేశాలు సైతం అభివృఎద్ధి చెందుతున్నా అన్ని వనరులు, టెక్నాలజీ ఉన్నా భారత దేశం అభివృఎద్ధి చెందడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వృఎత్తిరీత్యా సివిల్ ఇంజనీర్ అయిన తాను ఎన్నో దేశాలు తిరిగానని, అక్కడ జరుగుతున్న అభివృఎద్ధిని దగ్గరగా గమనించానని అన్నారు. శక్తి వంతమైన వ్యవస్థ భారత్ లో ఉందని, దేశాన్ని ఎలా అభివృఎద్ధి చేయాలనే విషయంపై తాను లోతుగా పరిశోధించినట్లు తెలిపారు. తనను గెలిపిస్తే అభివృఎద్ధికి మారుపేరుగా నియోజకవర్గాన్ని తీర్చి దిద్దుతానని అన్నారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో క్రైస్తవులు కూడా పోటీ చేస్తారు




హైదరాబాద్ మేజర్ న్యూస్:దేశ వ్యాప్తంగా క్రైస్తవుల పట్ల ప్రభుత్వాలు పార్టీలు అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా దేశం లోని అన్ని పార్లమెంట్ సెగ్మెంట్ లలో నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ తరవున అభ్యర్థులు పోటీ చేస్తారు– జాతీయ అధ్యక్షుడు జాన్ మస్కురానున్న పార్లమెంట్ ఎన్నికలలోఒక్కొక నియోజకవర్గంలో 100 నామినేషన్లు దాఖలు చేయనున్న నేషనల్ క్రిస్టియన్ బోర్డు సభ్యులు. క్రైస్తవుల చులకనగా చూస్తున్న రాజకీయ పార్టీలకు గుణపాఠం చెప్పే విధంగా ముందుకు వెళ్తామని తెలిపారు. మీకు ఉన్న పార్టీలు తప్పితే ప్రత్యాన్మాయం లేదు కదా అని వెటకరిస్తున్న అధికార, ప్రతిపక్షాలకు షాక్ ఇస్తామని తెలిపిన నేషనల్ క్రిస్టియన్ బోర్డు ప్రతినిధులు గెలువు ముఖ్యం కాదు... కానీ మా ఓటు మాకే వేసుకుంటాం.ఇదీ మా ఆత్మగౌరవ సమస్య అంటున్న క్రైస్తవ నాయకులు.ఈ భారీ నామినేషన్ల తో మా క్రైస్తవుల సత్తా చాటుతాముదేశంలోని అన్ని ఎంపీ నియోజకవర్గాల్లో ఈ స్థాయిలో నామినేషన్లు దాఖలు చేసి సత్తా చాటుతా.మా ఓటుతో మీరు మేలు పొంది మమ్మల్ని పట్టించుకోవడం లేదు మాపై దాడి జరిగిన మాట్లాడే నాధుడు లేదు మా ఆస్తులు ఆక్రమాలకు గురి అవుతున్న పట్టించుకునే నాయకుడు లేదు మా పేరు పై క్రైస్తవ మైనారిటీ నిధులను మీరు వినియోగించుకొని క్రైస్తవులకు రూపాయి కూడా న్యాయం చేయడం లేదు నిధులను మాకు తెలియకుండానే వాడుకుంటున్నారు. ఇదేం న్యాయం అని ప్రశ్నిస్తే కక్ష్య సాధింపులకు దిగుతున్నారు. అయ్యా ! మేము చేస్తున్న సేవను అడ్డుకున్నారు మా ఎఫ్ సి ఆర్ ఏ ఆపేశారు మతమార్పిడి పేరుతో మా సంఘాల పైన పాస్టర్ల పైన దాడి చేస్తున్నారు కొట్టడం చంపడం కాల్ చేయబడడం జరుగుతుంది మా ఆస్తులను ఆక్రమించుకుంటున్నారు ఇంత జరుగుతున్న ఏ ప్రధాన పార్టీలు గానీ ప్రతిపక్షాలు గాని భారతదేశవ్యాప్తంగా నోరు మెదపడం లేదు దీనికి కారణం చట్టసభల్లో మా క్రైస్తవులు లేకపోవడమే అందుకనే ఈ 2024 సంవత్సరంలో ప్రతి ఎంపీ నియోజకవర్గానికి వందమంది పాస్టర్లతో నామినేషన్ వేయించి క్రైస్తవులు ఓట్లు పడకుంటే ప్రభుత్వాలు ఎలా పడిపోతాయో రుచి చూపిస్తాం ఇది నేషనల్ క్రిస్టియన్ బోర్డ్ చేపట్టబోయే మహా ఉద్యమం దీనికి దేశవ్యాప్తంగా ఉన్న అన్ని క్రైస్తవ సంఘాల మద్దతుతో ముందుకెళ్తాం దీనికోసం ప్రతి ఒక్కరు అడుగులు అడిగేసి ఆకలినైనా భరిస్తాం అవమానాన్ని సహించం అన్న నినాదంతో మన ఓటును మనం వేసుకుందాం క్రైస్తవుల ఐక్యత చాటిస్తాం.

# వరసిద్ధి వినాయక స్వామి వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న కార్పోరేటర్ కళ్లెం నవజీవవన్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురం హైకోర్టు కాలనీలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో స్థానిక కార్పోరేటర్ కళ్లెం నవజీ వన్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాధుని కృపతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో కాలనీ అధ్యక్షులు బాదం శ్రీనివాస్, బిజెపి నాయకులు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఎంతో కీలకం

- మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా
- 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షలకు హాజరవుతున్న ఖాజాగూడ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అభిలాషించారు. ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి ఎంతో కీలకమని, భవిష్యత్తు లో మన జీవితం ఏ దిశలో సాగాలో నిర్ణయించేది పదవ తరగతి అని అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి సాయిబాబా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సాయిబాబా మాట్లాడుతూ ఖాజాగూడ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేసి, అల్ ది బెస్ట్ చెప్పడం



ప్రతిసంవత్సరం ఆనవాయితీగా వస్తుందన్నారు. పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని, చదువుకున్న పాఠశాలకు, విద్య చెప్పిన గురువులకు, కన్న తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ రాజశేఖర్ రెడ్డి, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ శ్యామల, మని మాధురి, వెంకట్ రామ్ రెడ్డి, నరహరి, శ్రీనివాస్ రెడ్డితో పాటు నాయకులు నరేష్, అంజమ్మ, రాజు ముదిరాజ్, రమేష్ గౌడ్, బాలమణి తదితరులు పాల్గొన్నారు.

# రూ.4 కోట్ల ప్రభుత్వ పాఠశాల రెంట్లను ప్రభుత్వం చెల్లించాలి

**రెంటెడ్ బిల్డింగ్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అతిక్**



హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : జంట నగరాల్లో పెండింగ్ లో ఉన్న సుమారు 110కు పైన ప్రభుత్వ పాఠశాలలకు సంబందించిన రూ.4 కోట్ల అద్దె రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని రెంటెడ్ బిల్డింగ్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మహ్మద్ అతిక్, కార్యదర్శి జహంగీర్ అలీ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడేళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న పాఠశాలల రెంట్స్ విడుదల చేస్తామని చెప్పినా నేటి వరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఐతే ప్రాపర్టీ టాక్స్, కరెంట్ బిల్స్ ఎలా కట్టేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పాఠశాల డైరెక్టరేట్ కు సైతం వినతి పత్రం అందజేశామని అన్నారు. ఆరు నెలల క్రితం బిల్లులు డిఈఓ ఆఫీస్ కు వచ్చినప్పటికీ తమకు ఇవ్వడం లేదని అన్నారు. అధికారులు చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాని ఆరోపించారు. అధికారుల తీరుపై విసుగు చెంది శనివారం పాఠశాలలకు తాళం వేసినట్లు వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు న్యాయం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నేతలు ఆఫీజ్ ఖాన్, మహ్మద్ వహిద్ ఉద్దీన్, మహ్మద్ హామీద్ మొయ్యోద్దీన్ పాల్గొన్నారు.

# నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను పొందడం ప్రతి మహిళ హక్కు

**- రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ, ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్. చోంగ్తు - మహిళల క్యాన్సర్‌పై అవగాహన మరింత పెంపొందించడానికి టు గెథెర్ ఫర్ హర్ - కాంపెయిన్‌ను ప్రారంభించిన అపోలో క్యాన్సర్ సెంటర్**



హైదరాబాద్,మేజర్ న్యూస్ : నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను పొందడం ప్రతి మహిళ హక్కు అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ కుటుంబ సంక్షేమశాఖ, ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జడ్. చోంగ్తు. శనివారం హైదరాబాద్ లోని హోటల్ తాజ్ డెక్కన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ,మహిళల క్యాన్సర్ కు అవసరమైన అన్ని సేవలు , వనరులను అందరికీ అందుబాటులో ఉంచే లక్ష్యం తో ఈ కార్యక్రమానికి మావంతు మద్దతు ఇస్తామన్నారు. మహిళల క్యాన్సర్ పై అవగాహన పెంపొందించడం కోసం ప్రత్యేకంగా ఈ టుగెదర్ ఫర్ హర్,కాంపెయిన్ ను రూపొందించామని, మహిళలు తమ ఆరోగ్యం పట్ల మరింత ద్రుష్టి సారించాలని అపోలోవైద్యులు సూచించారు. భారత దేశంలోనే తొలి సారిగా పర్పుల్ క్లిప్ ఛాంపియన్స్ బ్రిగేడ్‌ను ప్రవేశపెట్టామని. ఈ సమావేశంలో డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. మహిళల ఆరోగ్యం,భద్రత ఒకదానితో ఒకటి అనుసంధానం కలిగిఉన్నాయని ఈ సమస్యను ముందస్తుగా గుర్తించడాన్ని ప్రోత్సహించడం ద్వారా,మహిళలు తమ ఆరోగ్యం పట్ల పూర్తి నియంత్రణ సాదించగలుగుతారని అన్నారు. చబ్ (సంస్థ )–హెడ్,ఎచ్‌అర్, స్వప్న సారిపల్లి మాట్లాడుతూ ..వర్క్ ప్లస్ సపోర్ట్ ప్రాముఖ్యతను హైలైట్ చేస్తూ, ఆరోగ్యవంతమైన మహిళలు బలమైన సంఘాలను తయారు చేయగలుగుతారని.ప్రతి సంస్థ మహిళా వర్క్‌ఫోర్స్ శ్రేయస్సుకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ క్లాసికల్ డాన్సర్, కొరియోగ్రాఫర్, స్కాలర్ ఆనంద శంకర్,అపోలో క్యాన్సర్ సెంటర్ వైద్యులు సర్జికల్ గైనిక్ఆం కాలజిస్ట్ డాక్టర్ సాయి దయానా,సర్జికల్ బ్రెస్ట్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ప్రతిమ కనుమూరితో పాటు డైరెక్టర్ డాక్టర్ పి విజయ్ ఆనంద్ రెడ్డిలు పాల్గొన్నారు.




# బాలగంగాధరయ్య 'అక్కమహాదేవి' నాటకం తాత్విక సందేశం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : అన్నిసాహిత్యప్రక్రియల్లో నాటకం మానసోల్లాసాన్ని కల్గిస్తుంది.1880కు పూర్వం తెలుగు నాటకాలన్నీ సంస్కృతం నుండి వచ్చిన అనువాదాలే.అక్క(అక్కమహాదేవి )ఆధ్యాత్మికంనాటకాన్ని యం. బాల గంగాధరయ్యరచించారు.లాప్రాక్టీస్ చేస్తున్నారు ఈ రచయిత.2001వరకు ప్రభుత్వ ఉద్యోగం చేసారు. ఉద్యోగవిరమణ అనంతరం సాహిత్యంలో వివిధ ప్రక్రియల్లో కృషిచేస్తున్నారు.2017నుండి విస్తృతంగా రచనలు చేస్తున్నారు.భక్తిచారిత్రిక అంశాలతో అక్కమహాదేవి రచనను అందించారు.బసవేశ్వరుని సమకాలీకురాలైన అక్కమహాదేవి గొప్పశివభక్తురాలు.ఆమె రచనలు కన్నడ తెలుగు సాహిత్యంలో విశిష్టస్థానాన్ని సంపాదించాయి.బాలగంగాధరయ్య అక్కమహాదేవి విశిష్టచరిత్రనుతెలుగువారికి అందివ్వడం గొప్పవిషయం.అక్కమహాదేవి తాత్విక బోధనలను రచయిత యం.బాలగంగాధరయ్య చక్కగా ఈ నాటకంలో వివరించడం విశేషం.

# స్టాఫ్ నర్సు ఉద్యోగంకు దరఖాస్తుల ఆహ్వానం

ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. ఎర్రగడ్డలోని ఏఆర్‌టీ సెంటర్ ప్రభుత్వ జనరల్ మరియు చెస్ట్ హాసుపత్రిలో స్టాఫ్ నర్సు ఉద్యోగం కొరకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తు హాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మహబూబ్ ఖాన్ నోటిఫికేషన్ విడుదల చేశారు. కాంట్రాక్ట్ ప్రాతిపదికన చేపట్టబోయో ఈ నియమకానికి అర్హతలపై ఆయన మాట్లాడుతూ జనరల్ నర్సింగ్, బీఎస్సీ నర్సింగ్‌తో పాటు జనరల్ నర్సింగ్‌లో 5 , హెచ్ఐవి / ఎయిడ్స్ రంగంలో 1 సంవత్సరం అనుభవం కలిగి ఉన్న వారు ఈ నెల 23 వ తేదీ వరకు హాసుపత్రిలో దరఖాస్తు సమర్పించాల్సిన అవసరముందని తెలిపారు.

# అభ్యాసం అనేది నిరంతర ప్రక్రియ

## అపజయాలే పునాదులుగా విద్యార్థులు విజయాలు సాధించాలి : సుబ్బారావు పావులూరి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభ్యాసం అనేది నిరంతర ప్రక్రియ అని, అపజయాలే పునాదులుగా విద్యార్థులు విజయాలు సాధించాలి సుబ్బారావు పావులూరి పేర్కొన్నారు. శనివారం విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇనిస్టూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అనంత్ టెక్నాలజీస్ సంస్థ వ్యవస్థాపక చైర్ పర్సన్ డాక్టర్ సుబ్బారావు పావులూరి, డి ఆర్ డి ఎల్ సంస్థ శాస్త్రవేత్త సంచాలకులు డాక్టర్ జి ఏ శ్రీనివాస మూర్తులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ మేధస్సులో నిక్షిప్తమై ఉన్న జ్ఞానమే విద్య ద్వారా వెలికి వస్తుందని, చంద్రయన్ 3 వంటి విజయాల ద్వారా భారతీయులు ఏదైనా సాధించగలరని లోకానికి చెప్పగలిగామని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకునే నైపుణ్యాలు విలువలు నేర్చుకోవాలని సూచించారు. కృఎత్రిమ మేధ వంటి అధునాతన సాంకేతిక ఎంత విస్తరించినా మౌలికంగా ఇంజనీరింగ్ రంగంలో అభివృఎద్ధి వల్లనే ఎటువంటి సాంకేతికత రాణించగలుగు తుందని గుర్తు చేశారు. విదేశాలలో విద్య నేర్చుకున్న



కూడా తిరిగి భారతదేశానికి వచ్చి అభివృఎద్ధి చేయాలని విద్యార్థులకు వారు పిలువునిచ్చారు. గత విద్యా సంవత్సరంలో అత్యున్నత ప్రతిభను కనబరిచి బంగారు పతకాలను సాధించిన విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. కళాశాలలో జరుగుతున్న సాంస్కృఎతికోత్సవం సెంటిలేషన్స్ 2కే24 లో భాగంగా గత రాత్ర కళాశాలలోని సంగీత కూటమి క్రషండో సభ్యుల కాక, గాయని గాయకులు హరిచరణ్, రమ్య





బెహరా, బ్యాండ్ ఎలిజియం దినకర్ కల్వల, కొంచెం హట్ కే చిత్ర బృఎందం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జె ఎస్ రావు, ప్రధానాధ్యాపకులు డాక్టర్ సి డి నాయుడు, సంచాలకులు డాక్టర్ బి చెన్నకేశవరావు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 19వ తేదిన రవీంద్ర భారతిలో భారతీయ సంస్కృతి-అంతర్జాతీయ సాంస్కృతిక సంబర మహెూత్సవ వేడుకలు-డా. శాంతి కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః శ్రీశాంతి క్రిష్ణ సేవా సమితి,తెలంగాణ రాష్ట్ర భాషా-సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఈనెల 19వ తేదిన సోమవారం ఉదయం రవీంధ్ర భారతి మెయిన్ హాల్‌లో కవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ (యు.ఎస్.ఏ.),విశ్వ కర్మ ఫౌండేషన్ అండ్ సేవా ట్రస్ట్‌ల సహకారంతో "భారతీయ సంస్కృతి-అంతర్జాతీయ సాంస్కృతిక సంబర మహోత్సవాలు,వి.కె.ఎఫ్.ఎస్.టి. వారిచే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ప్రొత్సాహంకోసం ఈ మహోత్సవాలను భారీ ఏత్తున నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు విశ్వ కళా విరాట్ ,ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత,సహస్ర మహోత్సవ సామ్రాట్ డా. శాంతి కృష్ణ ఆచార్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహోత్సవ సంబరాల్లో భాగంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు సి.సి.ఎస్. విభాగం టీమ్ -5 ఏ.సి.పి. కె.ఎం. కిరణ్‌కుమార్ గార్కి ఆత్మీయ గౌరవ సన్మాన సత్కారం కార్యక్రమంకూడ ఉంటుందన్నారు. ఈ సంబరాల మహోత్సవాలకు భారీగా ఆత్మీయులు,కళాభిమానులు,శ్రేయోభిలాషులు, బంధు,మిత్రులందరు తప్పని సరిగ్గా పాల్గొని మహోత్సవాలను దిగ్విజయం చేయాలని డా. శాంతి కృష్ణ ఆచార్య కోరారు. పూర్తి వివరాలకు ఫోన్ 9849262619,9390996446 అనే నెంబర్లను సంప్రదించాలని డా. శాంతి కృష్ణ ఆచార్య తెలిపారు.

# నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదు

## డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అభివృఎద్ధి పనులు చేపట్టేటప్పుడు నాణ్యతలో పడే ప్రసక్తే లేదని, చేపట్టిన అభివృఎద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ రెడ్డీస్ ఎవెన్యూ 1ఈ, అక్ర్యాఎతి అపార్ట్మెంట్స్ వద్ద రూ 15లక్షలు వ్యయంతో నూతనంగా ప్రారంభిస్తున్న సీసీ రోడ్డు పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, నాయకులు దశరథ్, ఇంజనీర్ అరుణ్, కాంట్రాక్టర్ , స్థానిక వాసులు వారణాసి కిరణ్, శివ, జీవన్ రెడ్డి, రమేష్ రెడ్డి, నాగి రెడ్డి, సతీష్, గీత, రజిత, కిరణ్ మై, అనిల్, రాజేందర, రామకృఎష్ణ, సురేష్ సుధాకర్ రెడ్డి, విశ్వ, హరీష్, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ని దేశ్ కి నేత కాకుండా అడ్డుకోవడానికే ఎమ్మెల్సీ కవిత అరెస్టు కుట్ర





కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కెసిఆర్ ని దేశ్ కి నేత కాకుండా అడ్డుకోవడానికే పన్నిన కుట్రలో భాగంగానే ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేసారని బిఆర్ఎస్ శ్రేణులు పేర్కొన్నారు. శనివారం సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు పిలువు మేరకు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద సూచనల మేరకు షాపూర్ నగర్ లోని ఉషోదయ టవర్స్ వద్ద నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రధానమంత్రి మోడీ, దర్యాప్తు సంస్థ ఈడికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్యాప్తు సంస్థలను కీలుబొమ్మలుగా చేసుకొని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కక్ష సాధింపు చర్యలను, ఎమ్మెల్సీ కవితను అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రెండు జాతీయ పార్టీలు కుట్రలు, కుతంత్రాలు చేస్తూ దేశ ప్రజల సంక్షేమం కోసం పనిచేసే ప్రాంతీయ పార్టీలను కూకటి వేళ్ళతో పెకిలించి ఆ పార్టీలను లేకుండా చేయాలనే కుటిల ఆలోచనతో కవితను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే రోల్ మోడల్ గా తయారుచేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై దేశ ప్రజలు దేశ్ కి నేత కెసిఆర్ అనడం రెండు జాతీయ పార్టీలకు నచ్చడం లేదని అన్నారు. ఇటువంటి కక్ష సాధింపు చర్యలకు బిఆర్ఎస్ పార్టీ భయపడే ప్రసక్తే లేదని, ప్రధాని మోడీ కక్ష సాధింపు చర్యలను దేశ ప్రజలు గమనిస్తున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దొంగ నాటకాలు ఆడుతున్న రెండు జాతీయ పార్టీలకు దేశ ప్రజలు సరైన బుద్ధి చెబుతారన్నారు. వెంటనే ఎమ్మెల్సీ కవితను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రధాని మోడీ అవలంబిస్తున్న నిరంకుశ పాలనను నిరసిస్తూ కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ మహిళా నాయకురాలు ప్రధాని మోడీ చిత్రపటానికి చెప్పుల దండ వేశారు. నిరసన తెలియజేస్తున్న బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి జీడిమెట్ల ఠాణాకు తరలించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భండారి లేఔట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ నిజాంపేట్ గ్రామంలో అతి పెద్ద కాలనీ అయిన భండారి లేఔట్ కాలనీ లోని రోడ్ నెంబర్ 3బి కమ్యూనిటీ హాల్ లో శనివారం భండారి లేఔట్ సంక్షేమ సంఘం, మనబ్ సేవా సర్వీస్ ఎన్జీవో ఇరువురి సహకారంతో యశోదా హాస్పిటల్స్ హైటెక్ సిటీ సౌజన్యంతో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించటం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, ఆప్తమోలోజి, డెంటల్ పరీక్షలు నిర్వహించటం జరిగింది. సుమారుగా 300 కాలనీ మహిళలు పెద్దవారు పరీక్షలు చేపించుకున్నారు వాసన్ ఐ కేర్ ద్వారా కంటి పరీక్షలు వాసన్ ఐ కేర్ ద్వారా కంటి పరీక్షలు ప్రైమ్ రిహాబ్ సొల్యూషన్స్ ద్వారా చిన్నపిల్లలకు, పెద్దలకు హియరింగ్ స్క్రీనింగ్ నిర్వహించటం జరిగింది.

# ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి శనివారం ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజుని శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి లక్ష్మారెడ్డికి అభినందనలు తెలియజేసారు. తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని అత్యధిక మెజారిటీ అందించడానికి తనవంతు కృఎషి చేస్తానని అన్నారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృఎద్ధి కూకట్పల్లి నియోజకవర్గం ప్రజలు ఎప్పటికీ మరిచిపోరని కచ్చితంగా బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్లీజ్... గ్రూప్-1 పరీక్షకు వయో పరిమితి 51 ఏళ్లకు పెంచాలి



- రాష్ట్రంలో గ్రూప్ - 1 పరీక్ష జరగక 13 ఏళ్లు దాటింది.
- తమిళనాడులో ఉద్యోగ వయోపరిమితి 53 ఏళ్లు ఉంది.
- కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చింది నిరుద్యోగులు మాత్రమే.
- రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ నిరుద్యోగుల సమితి విజ్ఞప్తి

హిమాయత్నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం 2024 సంవత్సరంలో విడుదల చేసే అన్ని ఉద్యోగ నోటిఫికేషన్ లకు వయోపరిమితిని 46 ఏళ్ల నుంచి 51 పెంచాలని తెలంగాణ నిరుద్యోగుల సమితి సభ్యులు కె.శ్రీనివాస్ రెడ్డి, సీహెచ్.వెంకట్ నారాయణ, ఇ. మంజుల రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... గ్రూప్-1 పరీక్షతో పాటు ఇతర పోటీ పరీక్షల అర్హతకు ప్రస్తుతం ఉన్న వయో పరిమితి 46 నుంచి 51 ఏళ్లకు ఈ ఒక్కసారి పెంచి తమకు న్యాయం చేయాలన్నారు. 50 ఏళ్ళు నిండిన వాళ్ళు సుమారు 5 లక్షల మందికి పైగా ఉన్నారని, వయస్సు అయిపోతున్న దృాఎష్ట్యా సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేశారు. వయో పరిమితి పెంచాలని గతంలో హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. త్వరలో 600 పోస్టులకు పైగా గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో తమకు అవకాశం కల్పించాలన్నారు. అలాగే గ్రూప్-2 రాసేందుకు కూడా అనుమతి ఇవ్వాలన్నారు. తమిళనాడులో జనరల్ కేటగిరిలో 53 ఏళ్ళు ఇచ్చారని వారు గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియమకాల కోసం రెండవ దశ తెలంగాణ ఉద్యమంలో తాము కీలకపాత్ర వహించమని తెలిపారు. 1 లక్ష ఉద్యోగాలు ఇస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం కాలయాపన చేసింది అన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం నోటిఫికేషన్ లో ఆలస్యం, నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యం చేసి తమ భవిష్యత్తుకు తీరని అన్యాయం చేశారని వాపోయారు. 2016లో 34 ఏళ్ళు ఉన్న వయసును 44 సం.కి పెంచినప్పటికీ కెసిఆర్ ప్రభుత్వం గ్రూప్-1 నోటిఫికేషన్ ఇవ్వలేదని అన్నారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పించుకొని వయోపరిమితిని పెంచాలని వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మోసాల మోడీని ఇంటికి సాగనంపుదాం

**- భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతి ప్రచార హోర్డింగ్ ఆవిష్కరణ - ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి**

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతిరిది):భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో మోసాల మోడీని ఇంటికి సాగనంపుదామని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 91వ వర్ధంతి సందర్భంగా హిమాయత్ నగర్ లోని, సత్య నారాయణ రెడ్డి భవన్ ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన ప్రచార హోర్డింగ్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధర్మేంద్రమాట్లాడుతూ... భగత్ సింగ్ జీవితం భారత దేశ యువతకు స్ఫూర్తిదాయకమని, అటువంటి మహనీయుని త్యాగాలను నేటి సమాజానికి తెలపాల్సిన భాద్యత పాలకులదేనని వారు ఉద్ఘాటించారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. భగత్ సింగ్ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. దేశ ప్రధాని దేశ ప్రజలను అన్ని విధాలుగా మోసం చేసారని, ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంలో ఘోరంగా విఫలమయ్యారని ఆరోపించారు. 75సంవత్సరాలు గడిచినా ప్రజలకు పూర్తి స్థాయి మౌలిక వసతులు ఎందుకు కేటాయించలేకపోతున్నారో చెప్పాలని వారు డిమాండ్ చేశారు. దేశ అభివృాఎద్ధి అంటే మతాల మధ్య చిచ్చుపెట్టడమేనా అని వారు మోడీని ప్రశ్నించారు. దేశ ప్రధాని ప్రభుత్వ రంగ సంస్థలను, దేశ వనరులను యథేచ్ఛగా కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేశారని ఆరోపించారు.




అందుకే మోసాల మోడీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి ఇంటికి సాగనంపాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంలోనే భగత్ సింగ్ దేశానికి బ్రిటిష్ ముష్కరులతో పోరాడి స్వాతంత్ర్యం తీసుకువస్తే, మోడీ ప్రజలను మోసం చేయడంలో, ప్రజల మధ్య చీలికలు తేవడంలో సిద్ధహస్తుడయ్యాడని వారు ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్,నేతలు కళ్యాణ్, అరుణ్, సాహిత్, కిరణ్, మధు, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో విజయవంతంగా ముగిసిన క్రీడా పోటీలు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లో 'గస్టో- 2024' పేరిట నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిసినట్టు శనివారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. విజేతలకు ప్రొఫెసర్ సి.త్రినాథరావు, ప్రొఫెసర్ ఎం. ఆక్కలక్ష్మి, డాక్టర్ ని. ఫణికుమారి, డాక్టర్ ఉమా సుస్మిత పెరెపో, డాక్టర్ ఎం.నారాయణరావు చౌదరి తదితరులు బంగారు పతకాలు, ట్రోఫీలను ఇచ్చి సత్కరించారు. వివిధ క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులలో క్రీడా స్ఫూర్తి పెంపొందుతుందని వారు ఉద్ఘాటించారు.ముఖ్యమైన జీవిత పాఠమైన గెలుపు-ఓటమి..రెండింటినీ సునాయాసంగా అంగీకరించడం నేర్చుకుంటారని వారు అభిప్రాయపడ్డారు.వివిధ క్రీడా పోటీల విజేతలు, ద్వితీయ విజేతల వివరాలు:బ్యాడ్మింటన్ విజేత భవన్స్, రన్నరప్ మహీంద్రా విశ్వవిద్యాలయం:బాస్కెట్బాల్ (పురుషుల) విజేత సీఎన్ఆర్ నీజేఐఈటీ, రన్నరప్ గీతం: బాస్కెట్బాల్ (మహిళలు) విజేత విల్లా మేరీ, రన్నరస్ మహీంద్రా విశ్వవిద్యాలయం; క్రికెట్ విజేత ఎంవీఎస్ఆర్, రన్నరప్ గురునానక్ ఇన్స్టిట్యూట్; ఫుట్బాల్ (పురుషులు) విజేత మహీంద్రా విశ్వవిద్యాలయం, రన్నరప్ గీతం; ఫుట్బాల్ (మహిళలు) విజేత గీతం, రన్నరప్ సుహీంద్రా విశ్వవిద్యాలయం; కబడ్డీ (పురుషులు) విజేత గీతం, రన్నరప్ ఏఎస్ఆర్ ఏజేఐఈటీ; కబడ్డీ (మహిళలు) విజేత గీతం, రన్నరప్ సిఎన్ఆర్ విజేఐఈటీ; టేబుల్ టెన్నిస్ (పురుషులు-సింగిల్స్) విజేత మెథడిస్ట్ కళాశాల విద్యార్థి త్రిశూల్, రన్నరప్ గీతం విద్యార్థిటేబుల్ టెన్నిస్ (పురుషులు- డబుల్స్) విజేతలు విట్-ఏపీకి చెందిన సందీప్-అభిషేక్, రన్నరప్ మహీంద్రా.విశ్వవిద్యాలయానికి చెందిన సీవర్ -రోహిత్:టేబుల్ టెన్నిస్ (మహిళలు సింగిల్స్) విజేత కేఎస్ఆర్యూ హెచ్ఎస్కు చెందిన ఇక్షిత, రన్నరప్ మహీంద్రా విశ్వవిద్యాలయానికి చెందిన ఆయుషి;త్రోబాల్ విజేత ఏఎన్ఆర్ వీజేఐఈటీ, రన్నరప్ సుహీంద్రా విశ్వవిద్యాలయం; వాలీబాల్ విజేత నిజాం కళాశాల, రన్నరప్ నిట్-ఏపీ,తొలుత, న్యూఢిల్లీలో జనవరి 26న నిర్వహించిన గణతంత్ర దినోత్సవ పెరేడ్లో ఎన్సీసీ తరఫున సాంస్కృాఎతిక ప్రదర్శన చేసిన బీసీ విద్యార్థిని భావరాజు నందినిని అతిథులు సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని స్పోర్ట్స్ మేనేజర్ తపస్వి సమన్వయం చేయగా, క్రికెట్ టీమ్ కెప్టెన్ యశ్వంత్ రెడ్డి వందన సమర్పణతో ముగిసింది.

## తనకు పెన్నులపై ఉన్న మక్కువతో ఒక భారీ బాల్ పెన్ తయారు చేసిన తెలంగాణా వాసి



హైదరాబాద్, మేజర్ న్యూస్; నిజామాబాద్ కు చెందిన ఆచార్య మాకునూరి శ్రీనివాస తన అద్భుతమైన నైపుణ్యం, సృాఎజనాత్మకతతో చరిత్రలో తనదంటూ ఒక చెరగని ముద్రను వేసుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన బాల్ పెన్ తయారు చేసి రికార్డులు బద్దలు కొట్టారు. 5.5 మీటర్ల ఎత్తుతో, 37.2 కిలోల బరువుండే ఈ ఊహాతీతమైన పెన్ కేవలం ఇంజినీరింగ్ ప్రజ్ఞ మాత్రమే కాదు. భారతీయ పురాణాల చిత్రాలు సొంపుగా చెక్కబడిన అత్యద్భుతమైన కాన్వాస్ కూడా. ఈ అసాధారణ కలం ఏలా తయారైందో తెలుసుకునేందుకు సోమవారం, మార్చి 18వ తారీఖున ప్రసారం కాబోతున్న 'ఓఎంజి! యే మేరా ఇండియా' కార్యక్రమం చూడండి, కేవలం హిస్టరీ టీవీ 18లో. ఒక కొత్త ఒరవడిని సృాఎష్టిస్తూ తన పదో సీజన్కి చేరుకున్న ఈ ఫ్యాక్చువల్ ఎంటర్టైన్మెంట్ షో ప్రతి సోమవారం రాత్ర 8 గంటలకు ప్రసారమవుతుంది. తమ అసమానమైన ప్రతిభతో, వింత అభిరుచులతో, సమాజాన్ని ప్రభావితం చేస్తూ, సాంకేతిక అద్భుతాలను సృాఎష్టిస్తున్న అబ్బురపరిచే, ఆహా అనిపించే వ్యక్తుల కథలను వీక్షకులకు అందిస్తూ తన వాగ్దా నాన్ని నిలబెట్టుకుంటోంది.శ్రీనివాస తయారు చేసిన పెన్, సాంప్రదాయ కళని, అధునాతన ఆవిష్కరణాలతో మేళవించాలనే ఆయన పట్టుదలకు చిహ్నం. అద్భుతమైన కథనాలు, సాంస్కృాఎతిక ప్రాముఖ్యత ఉన్న భారతీయ పురాణాల చిత్రాలను ఈ పెన్పై చెక్కారు. ఆచార్య మాకునూరి శ్రీనివాస సాధించిన విజయం ప్రపంచం మొత్తం గుర్తించింది, ప్రశంసించింది. రోజువారీ వస్తువులలో కూడా ఎన్నో ఆవిష్కరణలు చేయవచ్చని చెప్పడానికి ఈ గుర్తింపు ఒక ఉదాహరణ. ప్రపం చంలోనే అత్యంత పెద్దదైన ఈ బాల్ పెన్, ప్రయోజనకరమైన కళాత్మకతకి, పురాణ కథావ్యాప్తికి మధ్య ఒక వారధి లాంటిది. ఆ పెన్ను చూసిన వారందరిపైనా అదొక చెరగని ముద్ర వేస్తుంది. ఈ భారీ పెన్ రాబోయే కొన్ని తరాల కోసం చెరిగి పోని భారత పురాణాలను ఎలా సృాఎష్టించిందో తెలుసుకోవడానికి తప్పక చూ డండి.

**చేవెళ్లలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపు : మందకృష్ణ మాదిగ**



హైదరాబాద్, మేజర్ న్యూస్ బిజెపికి మద్ధతుగా చేవెళ్ల పార్లమెంట్ సన్నాహక సదస్సులో పాల్గొన్నమందకృాఎష్ణ మాదిగ, రావు గళ్ళ బాబు రంగారెడ్డి జిల్లా ఎంఎస్సీ ఇంచార్జ్ ఆధ్వర్యంలో చేవెళ్లలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్లో ఈ సదస్సు నిర్వహించబడినది.ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మందకృాఎష్ణ మాదిగ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మా పూర్తి మద్దతు లభిస్తుందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థి అయిన కొండా విశ్వేశ్వర్ రెడ్డికి భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో యువకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సారస్వత పరిషత్తు

## రాష్ట్ర స్థాయి గ్రంథ పురస్కారాలు

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :తెలంగాణ సారస్వత పరిషత్తు 2024 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రస్థాయి ఉత్తమ గ్రంథ పురస్కారాలకు సూచనలు, గ్రంథాలు ఆహ్వానించింది. 2022, 2023 సంవత్సరాల్లో తొలిసారి ముద్రణ పొందిన పుస్తకాలను మూడుప్రతుల చొప్పున పంపాలి.పద్య/ గేయ కవిత్వం, వచన కవిత్వం, కథ, నవల, సాహిత్య విమర్శ, ఇతరాలు, యువ పురస్కారం అనే ఏడు విభాగాల్లో పురస్కారాలు అందజేయనున్నట్టు పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీకి గ్రంథాలు పంపేవారు జన్మతః తెలంగాణ వారై ఉండాలని, ఇతర ప్రాంతాల వారు అర్హులు కారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. కవిత్వం 60 పుటలకు, మిగతా ప్రక్రియల్లో పుస్తకాలు 100 పుటలకు తక్కువ ఉండరాదు. రచయితలు తమ పుస్తకాలను మూడు ప్రతుల చొప్పున నేరుగా పంపవచ్చు.పాఠకులు ఎవరైనా తమకు నచ్చిన పుస్తకాన్ని పురస్కారానికి పరిశీలించవలసిందిగా సూచించివచ్చు. ఏప్రిల్ 25వ తేదీలోగా తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్ రోడ్డు,ఆబిడ్స్, హైదరాబాద్-1 చిరునామాకు పుస్తకాలను పంపాల్సి ఉంటుంది. . కి పుస్తకం వివరాలు ముఖ్యంగా పుస్తకం పేరు, రచయిత పేరు, ముద్రణ పొందిన సంవత్సరం, పుటల సంఖ్య పేర్కొంటూ పాఠకులు సూచనలు పంపవచ్చు. 20- 35 ఏళ్ల మధ్య వయసున్న వారు యువ పురస్కారం కోసం తమ రచనల్ని మూడేసి ప్రతుల చొప్పున పంపాలి. 9603727234 లో ఇతర వివరాలు తెలుసుకోవచ్చు.

# ప్రెస్ క్లబ్‌కు సహకారం అందిస్తా

## సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రెస్ క్లబ్ కు తన వనతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రెస్ క్లబ్ ఏ కార్యక్రమం చేపట్టిన ప్రభుత్వ నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని సీఎం చెప్పారు. శుక్రవారం నాడు జూబ్లిహిల్స్ లోని తన నివాసంలో ప్రెస్ క్లబ్ హైదరాబాద్ 2024 డైరీనీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అధ్యక్షులు ఎల్ వేణుగోపాల నాయుడు, ప్రధాన కార్యదర్శి ఆర్ .రవి కాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రావు, ఉపాధ్యక్షురాలు సి. వనజ కోశాధికారి రాజేష్, సంయుక్త కార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, రమేష్ వైట్ల. ఈసీ మెంబర్లు ఉమాదేవి, బాపూరావు, శ్రీనివాస్ తిగుళ్ల ,బి. గోపరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత అరెస్టు బీజేపీ, కాంగ్రెస్ కుట్ర

- ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- కవిత అరెస్టును వ్యతిరేకిస్తూ మియాపూర్ చౌరస్తాలో పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నిరసన





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమని, అక్రమ అరెస్ట్ అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆరోపించారు. కవిత అరెస్ట్ను తీవ్రంగా ఖండిస్తూ శనివారం మియాపూర్ ఎక్స్ రోడ్డు లో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి, మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ సాయిబాబా, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ.. రాజకీయ ప్రత్యర్థులను దెబ్బ తీసేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని, అందులో భాగంగానే ఎమ్మెల్సీ కవితను ఈడీ అరెస్ట్ చేసిందని నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని, అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం బీజేపీ, కాంగ్రెస్ కలిసి కుట్ర పన్నాయని, కేసీఆర్ ను రాజకీయంగా ఎదుర్కోలేక దొడ్డి దారిన కక్షపూరిత చర్యలకు తెర లేపిందని ఆరోపించారు. ఈడీ, ఐటీ సంస్థలతో ప్రత్యర్థి పార్టీలను తన గుప్పిట్లో పెట్టుకోవాలని మోడీ చూస్తున్నారని, ఇది ఎంతోకాలం చెల్లదని అన్నారు. మోడీ తెలంగాణలో ప్రచారంకు వచ్చే ప్రతిసారీ తనతో పాటు ఈడీ, ఐటీ వారిని తీసుకొని వస్తారని, గత పదేండ్లుగా ఇదే జరుగుతుందన్నారు. కేసీఆర్ ను రాజకీయంగా ఎదురుకోలేకనే బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటి అయ్యాయని,సుప్రీం కోర్టు చెప్పిన మాటలకు విరుద్ధంగా ఈడీ అరెస్ట్ చేయడం సరికాదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ను దెబ్బతీయడం కోసమే కవితను అరెస్ట్ చేశారని ఆరోపించారు. సాయంత్రం 6 గంటల తరువాత ఒక మహిళ అని చూడకుండా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం అని, చట్టానికి వ్యతిరేకంగా ఈడీ వ్యవహరిస్తుందని, న్యాయస్థానాలపై మాకు పూర్తి విశ్వాసం ఉందని, కవిత నిజాయితీతో బయటకు వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి కమిటీ సభ్యులు ఐక్యతతో పని చేయాలి : మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సంఘాల ఐక్యమత్యంతోనే కాలనీలు అభివృ ఎద్ధి చెందుతాయని, ఐక్యమత్యంతో ఉంటూ కాలనీల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృాఎష్టికి తీసుకురావాలని, అప్పుడే కాలనీల అభివృాఎద్ధికి చర్యలు తీసుకుంటామని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం 14వ డివిజన్ వెంకట్రాయనగర్ కాలనీ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు కార్యవర్గ సభ్యులను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ సంక్షేమానికి ఎల్లవుడూ కృాఎషి చేయాలని, అభివృాఎద్ధి పనులకు ఎల్లవుడూ తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు అధ్యక్షుడు రవీందర్రెడ్డి, ఉపాధ్యక్షులు రామకృాఎష్ణ, స్వరూప రావు, కార్యదర్శి రాజేష్, కోశాధికారి చందు కుమార్, జాయింట్ సెక్రటరీలు లక్ష్మణ్ రావు, అజయ్ ఝా, కన్వీనర్లు మహమ్మద్ ఫరూక్, రమాకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దానం నాగేందర్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దు

**- ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలు**




బంజారాహిల్స్ ;మేజర్ న్యూస్ : కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు పార్టీని వీడి అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ను మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోకూడదని ఖైరతాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం నాంపల్లిలోని గాంధీభవన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన దానం నాగేందర్ న్యాయంగా ప్రజా ఓట్లతో గెలవలేదని భూ కబ్జాలు, సెటిల్మెంట్లు చేసిన డబ్బులో కొంత డబ్బును ఎలక్షన్ల ముందు ప్రజలకు పంచి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీపీసీసీ అధ్యక్షులుగా ఎన్నికైన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త అహర్నిశలు ఓ సైనికుడిలా కృాఎషి చేశారని తెలిపారు. ఇప్పుడు దానం నాగేందర్ ను కాంగ్రెస్ పార్టీలోకి చేర్చుకుంటే పార్టీ ప్రతిష్టను, కార్యకర్తల మనో ధైర్యంని దెబ్బతీసిన వారు అవుతారని అన్నారు. దానం నాగేందర్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని ప్రతీ కార్యకర్త మనోధైర్యాన్ని దెబ్బతీయకూడదని ముఖ్యమంత్రికి ,కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## కౌటికె ఆదిత్యకు ఘన సన్మానం




హైదరాబాద్,మేజర్ న్యూస్: భారతీయ జీవిత బీమా సంస్థ సౌత్ సెంట్రల్ జోన్ సికంద్రాబాద్ డివిజన్ లో గత క్యాలెండరు ఇయర్ లో అత్యధిక ప్రీమియం సంస్థలో మదువు చేసి అందరికంటే ముందువరుసలో ఉన్న కౌటికె ఆదిత్య ను శనివారం హోటల్ మ్యారెట్ లో ఏజెంట్ల కొరకు ప్రత్యేకముగా ఏర్పాటు చేసిన సన్మాన సభలోసౌత్ సెంట్రల్ జోన్ జోనల్ మేనేజర్ ఎల్.కె శామ్ సుందర్ ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో 300 మంది డివిజన్ లోని ప్రముఖ ఏజెంట్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గ విచ్చేసిన జోనల్ మేనేజర్ ఆదిత్య చేస్తున్న జీవిత బీమా ప్రొఫెషనల్ విధానాన్ని ప్రశంసించారు. ఈ సందర్భంగా విడుదల చేసిన టాప్ ఏజెంట్ల వివరాలతో విడుదల చేసిన పుస్తకం లో సీనియర్ డివిజనల్ మేనేజర్ రామయ్య కౌటికె ఆదిత్య, కౌటికె కావ్య డివిజన్ లో వున్న అందరు ఎండిఅర్టి ఏజెంట్ల కంటే ప్రతి సంవత్సరం లాగే ఎక్కువ చేసి అందరికంటే ముందు వున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.అంతే కాకుండా వారు చేస్తున్న ప్రొఫెషన్ లో అందరి కంటే ఎక్కువ చేసి నెంబర్ వన్ ఉండడం పట్ల అభినందించారు.ఈ సమావేశంలో మార్కెటింగ్ మేనేజర్ కె. సంధ్య రాణి, మేనేజర్ సేల్స్ ప్రసాద్, మరొక మేనేజర్ సేల్స్ ఉప్రశీ, డివిజినల్ మేనేజర్ నాగరాజు పాల్గొన్నారు.

సూర్య
సబ్-ఎడిటర్స్ కావలెను
'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు
సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నెం.
9494662279
మేనేజర్ - హెచ్ఆర్
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# నిరుపేద చిన్నారుల జీవితాలలో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ మస్తీ' ఆవిష్కరణ



హైదరాబాద్, మేజర్ న్యూస్ : నిరుపేద చిన్నారుల్ జీవితాలలో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మస్తీ'ని బంజారాహిల్స్ లో రాష్ట్ర పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్, ఐటీ కమ్యూనికేషన్స్ డిపార్ట్మెంట్ తెలంగాణా స్టార్ట్ అప్ తెలంగాణా ఓఎస్డీ ఎల్ రమాదేవి శనివారం లాంచనంగా ప్రారంభించారు. ఎం ఏ ఎస్ టీ ఐ అనగా మ్యూజిక్, ఆర్ట్స్, సైన్స్, టెక్నాలజీ,ఇన్నోవేషన్ (సంగీతం, కళలు, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్) అని అర్థం. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎఫ్టీసీసీఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్, ఫిక్కీ ఎఫ్ఎల్వో చైర్పర్సన్ రీతు షా,ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్, సీసీఎంబీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సోమదత్తా కారక్, బచ్పన్ బచావో ఆందోళన్కు లీగల్ కన్సల్టెంట్ శ్రీహర్షిత చడా, ఫుడ్4థాట్ సహ వ్యవస్థాపకుడు షెఫాలీ రావు హాజరయ్యారు.

యశోద ఫౌండేషన్ తలపెట్టిన ఈ 'మస్తీ' నిరుపేద పిల్లల ఉన్నతికి తోడ్పడనుంది. పైలట్ ప్రాజెక్టుగా ఉన్న ఈ మస్తీ సెంటర్ల్ నుంచి వచ్చిన విద్యార్థులు, తల్లిదండ్రులు తమ అనుభవాలను పంచుకున్నారు. మస్తీ సెంటర్లు ఏ విధంగా తమ ఉన్నతికి తోడ్పడుతున్నాయో వివరించారు. ఈ కార్యక్రమం మస్తీ పరిధిని విస్తరించడానికి ఉద్దేశించినది. భారతదేశ యువతకు సాధికారత,స్ఫూర్తిని అందించడానికి విస్తృత కమ్యూనిటీ మద్దతును ఆహ్వానిస్తుంది.

ఈ సందర్భంగా ప్రోఆర్ఛ్ సీఈవో యశోద ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సంతోష్ కావేటిమాట్లాడుతూ మస్తీని ప్రారంభించడం అంటే కేవలం ఒక ప్రోగ్రామ్ను ప్రారంభించడం కాదని,దేశంలోని నిరుపేద పిల్లల జీవితాలను మార్చడానికి ఒక ఉద్యమాన్ని లేవదీస్తున్నామని చెప్పారు. సంగీతం, కళలు, సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణలలో సంపూర్ణ అభ్యాస అనుభవాల ద్వారా ఈ యువ మనస్సుల విస్తారమైన సామర్థ్యాన్ని అన్లాక్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఎవరైనా వారి నేపథ్యంతో సంబంధం లేకుండా గొప్ప భవిష్యత్తును సృష్టించే దిశగా ఇది ఒక ముందడుగు అన్నారు. నెక్స్ట్ జనరేషన్ లీడర్స్, ఆవిష్కర్తలు, చేంజ్ మేకర్స్ని ప్రోత్సహించడానికి ఈ ప్రయాణంలో మాతో కలిసి రావాలన్నారు.

యశోద ఫౌండేషన్ గురించి

ఇది 2007లో స్థాపించబడింది. యశోద ఫౌండేషన్ ప్రోఆర్ఛ్ సీఎస్ఆర్ విభాగం, ఇది లాభాపేక్ష లేని సంస్థ. అచంచలమైన నిబద్ధత, మద్దతుతో అట్టడుగు, వెనుకబడిన వర్గాలను బలోపేతం చేయడానికి, అభివృద్ధి చేయడానికి పని చేస్తుంది. ఈ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం వెనకబడిన పిల్లలకు సంపూర్ణ అభ్యాస అవకాశాలను అందించడం.

ఈ ఫౌండేషన్ ఫ్లాగ్షిప్ ప్రోగ్రామ్ను దిశ అని పిలుస్తారు. దిశ అంటే 'కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్స్'.అణగారిన వర్గాల పిల్లలకు ప్రత్యేకమైన, సురక్షితమైన అభ్యాస స్థలాలను అందించడంతో పాటు అవసరమైన పిల్లలకు స్పాన్సర్షిప్ అందించడంపై దిశా దృష్టి సారిస్తుంది. కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్లు (సీఎల్సీలు) పిల్లల పాఠశాల విద్యను పెంపొందించడం ద్వారా, ఉన్నత విద్య, భవిష్యత్తు వృత్తి కోసం వారిని సిద్ధం చేయడానికి ఇప్పటికే ఉన్న ఏవైనా అభ్యాస అంతరాలను తగ్గించడంలో సహాయం చేస్తారు. విద్యావేత్తలతో పాటు కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్స్ జీవిత నైపుణ్యాలు, కెరీర్ అన్వేషణ, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ నైపుణ్యాలు, పాఠ్యేతర కార్యకలాపాలు అయిన క్రీడలు,పఠనం, సంగీతం, కళ, ఆరోగ్యం, సైన్స్ వర్క్షాప్లు తదితర వాటిపై దృష్టి పెడతాయి.

చదువును మధ్యలోనే ఆపేసే పిల్లల కోసం రెమిడియల్ లెర్నింగ్ ప్రాజెక్ట్గా ఇది ప్రారంభించబడింది. ఇప్పుడు కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్ ప్రోగ్రామ్ పిల్లలు బాధ్యతాయుతమైన భావి పౌరులుగా మారడానికి అవసరమైన సమగ్ర, సంపూర్ణ కార్యక్రమంగా అభివృద్ధి చేయబడింది. హైదరాబాద్లోని ఒక మురికివాడలో 2014లో ఒక పైలట్ ప్రాజెక్టుగా కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్ (సీ ఎల్ సీ) ప్రారంభమైంది. ఈ కార్యక్రమం క్రమంగా హైదరాబాద్, సికింద్రాబాద్, తెలంగాణ రాష్ట్రంలోని మూడు జిల్లాల జంట నగరాల్లో 16 సీ ఎల్ సీలకు విస్తరించింది. ఇవి పిల్లల ప్రధాన స్రవంతి విద్య కోసం సమీపంలోని ప్రభుత్వ పాఠశాలలకు అనుసంధానించబడి ఉంటాయి. కమ్యూనిటీ లెర్నింగ్ సెంటర్ కోసం ప్రభుత్వ పాఠశాలల్లోని స్థలాన్ని ఉపయోగించుకుంటాయి. స్పాన్సర్షిప్ ప్రోగ్రామ్ కింద ఫౌండేషన్ వివిధ నేపథ్యాల నుంచి వచ్చిన పిల్లలకు ఉన్నత విద్యను అభ్యసించడానికి వీలుగా స్పాన్సర్షిప్ను అందిస్తుంది.

ఈ రోజు వరకు ఫౌండేషన్ మా విద్యా కార్యక్రమాల ద్వారా 2100 పైగా పిల్లలు, వారి కుటుంబాల జీవితాలను ప్రభావితం చేసింది. ఫౌండేషన్ అవసరమైన వారికి ఆహారాన్ని పంపిణీ చేయడానికి ఫీడ్ ది హంగ్రీ కూడా నిర్వహిస్తుంది. ఇప్పటి వరకు 1,00,150 పైగా భోజనాలు అందించాం.

మస్తీ సెంటర్ గురించి

యశోద ఫౌండేషన్ ఏర్పాటు చేసిన ఈ మస్తీ వెనకబడిన పిల్లల సామర్థ్యాన్ని వెలుగులోకి తెస్తుంది. సంగీతం, కళలు, సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణల కోసం ఒక స్థలాన్ని అందిస్తుంది. ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది. అన్ని సౌకర్యాలు, మెంటర్లు, కోచింగ్లతో ఈ ప్రతిభావంతులైన పిల్లలు తమ సృజనాత్మకతను వెలికితీయగలరు. పెద్దగా కలలు కనగలరు. నైపుణ్యాలను పెంపొందించుకోగలరు. ప్రపంచంపై తమదైన ముద్ర వేయగలరు.

# బీజేపీ హయాంలో 'నయా భారత్' ఆవిష్కరణ

**- బీజేపీ చేవెళ్ల లోక్సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి**





హైదరాబాద్, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీహయాంలో 'నయా భారత్' ఆవిష్కృతం అయిందని బీజేపీ చేవెళ్ల లోక్సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. గచ్చిబౌలిలో శనివారం నిర్వహించిన మైహోం భూజావాసుల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశం అన్ని రంగాలలో ముందంజలో ఉందన్నారు. నాకు ఇప్పటికీ బాగా గుర్తుందని,డిజిటల్ ట్రాన్సక్షన్ పై ఎవరేమి మాట్లాడారో అని చెప్పారు. నిరక్షరాస్యులు అధికంగా ఉండే భారతదేశంలో అది సాధ్యం కాదన్నారని తెలిపారు. కానీ ఇప్పుడు భారతదేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా డిజిటల్ ట్రాన్సక్షన్స్ చేస్తున్నారని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో స్థిరమైన నిర్ణయాలకు ఇది నిదర్శనమన్నారు. ఏ గ్రామం చూసినా ఎవరి దగ్గర చూసిన స్మార్ట్ ఫోన్ ఉంటుందన్నారు. ఈ స్మార్ట్ ఫోన్ ఉపయోగించి చాలా సులభంగా డిజిటల్ ట్రాన్సక్షన్ చేయగలుగుతున్నారని చెప్పారు. గతంలో వలే ఎక్కడికైనా వెళ్లాలంటే జేబులో డబ్బులు పట్టుకెళ్లాల్సిన అవసరం లేదన్నారు. ఒక స్మార్ట్ ఫోన్ ఉంటే సరిపోతుందన్నారు. ఇది నయా భారత్కు ఉదాహరణ అన్నారు. మన దగ్గర పంతుళ్లు ఇచ్చే ఆశీర్వాదం ప్రపంచంలో మరెక్కడా ఉండదన్నారు. ధైర్య, స్థైర్య,విజయ ఈ ఆశీర్వాదంలోనే ఏదో తెలియని మహత్తు ఉందన్నారు. శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రవి యాదవ్ భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ల ఏర్పాటుపై హర్షం

**ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన**
**బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆదివాసి దళిత బీసీ, ఆర్థికంగా వెనుకబడ్డ అగ్రవర్ణ పేదలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధి కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ శనివారం వారి నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ తమ కార్యవర్గసభ్యులతో కలిసి గడిచిన 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ కార్పొరేషన్లకు ఫెడరేషన్లకు పాలక మండళ్లను నియమించకుండా బీసీలు, అణగారినవర్గాల నాయకత్వాన్ని అణగదొక్కిన విషయాన్ని తెలియజేసిన వెంటనే తమ విజ్ఞప్తులకు స్పందించి కార్పొరేషన్లను ప్రకటించడం సబ్బండ వర్గాల అభ్యున్నతిపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధిని, నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కార్యాలయంలో తాము చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్రంలో కులగణనను, బీసీ మైనార్టీ దళిత గిరిజన విద్యార్థులకు రెసిడెన్షియల్ గురుకులాలకు సమీకృత శాశ్వత భవనాలకు మంత్రివర్గ ఆమోదం తెలపడంతోబాటు నిధులను విడుదల చేయడం వాటిలో నాణ్యమైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయ నియామకాలను చేపట్టడం, టెట్ ను ప్రకటించడం లాంటి విషయాలన్నీ ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతోనే సాధ్యమవుతున్నాయని దాసు సురేశ్ కితాబిచ్చారు. బీసీలు దళితులు గిరిజనులు అణగారిన వర్గాల ఆర్థిక పరిపుష్టి కోసం ప్రజాపాలనలో వారికి సముచిత ప్రాధాన్యతను ఇస్తూనే ఈ వర్గాల అవకాశాలను ఇనుమడింపజేసేలా సహకరించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ప్రజాపాలనలో పెద్ద ఎత్తున బిసి దళిత మైనార్టీ గిరిజనులకు పెద్ద ఎత్తున అవకాశాలను కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు దాసు సురేష్ తెలిపారు.

# అయోధ్యలో శ్రీరాముని సరసన జాంబవంతుని విగ్రహం పెట్టాలి

**-నగరంలో జాంబవంతుని విగ్రహ ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించాలి - జాంబవంతుని చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి**

**- ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ఉన్న జాంబవంతుని గుడులను వెలుగులోకి తేవాలి -ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు తిమ్మన నవీన్ రాజు డిమాండ్**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అయోధ్యలో శ్రీరాముని పక్కన జాంబవంతుని విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాజధాని హైదరాబాద్ లో జాంబవంతుని విగ్రహ ఏర్పాటుకు రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వము కేటాయించాలని మాదిగ రాజ్యాధికార పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు తిమ్మన నవీన్ రాజు డిమాండ్ చేశారు. శనివారం హైదర్గూడా లోని ఎన్ఎస్ఎస్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ...నేటి యువతతో పాటు భవిష్యత్ తరాలకు జాంభవంతుని చరిత్రను తెలియజేసేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎండోమెంట్ ద్వారా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాలలో జాంబవంతుని చరిత్రను చేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలో జాంభవంతునికి పెద్ద టెంపుల్ లేక పోవడం దురదృష్టకరం అన్నారు. నెల్లూరులో మరుగున పడి ఉన్న 1100 ఏళ్ల పురాతన టెంపుల్ ను అభివృద్ధి చేయాలని అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న టెంపుల్ ళ్లను అభివృద్ధి చేయాలన్నారు. ఈ విషయంపై ప్రధాని మోడీ, బీజేపీ, కాంగ్రెస్ నేతలకు వినతి పత్రాలు అందజేస్తామని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లోగా స్పష్టమైన హామీ బిజెపి ప్రభుత్వం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహా,



ఎంఎస్ఎఫ్ హైదరాబాద్ అధ్యక్షులు ప్రవీణ్ జయరాంరాజ్ మాదిగ, మాదిగ యువసేన హైదరాబాద్ అధ్యక్షులు ఎల్లేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు జగదీశ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక సంపాదకులు సంజయ్ ఉపాధ్యాయ్ను సత్కరించిన ప్రాణిమిత్ర రమేష్ జాగిర్దార్ ఫౌండేషన్ బృందం



అబిడ్స్ జోన్,మేజర్న్యూస్ః గుజరాత్ రాష్ట్రంకు చెందిన ప్రముఖ పాత్రికేయులు, సంఘ సేవకుడు సంజయ్ ఉపాధ్యాయ్ను రమేష్ జాగిర్దార్ మెమోరియల్ ఫౌండేషన్ కార్యదర్శి రిధేష్ జాగిర్దార్,శ్రీకచ్చి గుర్జర్ జైన్ పరివార్ చైర్మన్ ప్రదీప్ సంఘ్వీ, శ్రీగుజరాతి ప్రగతి సమాజ్ శ్రీకచ్ఛీ మిత్ర మండల్ కార్యకారిణి సభ్యులు దినేష్ గోసర్, కచ్ఛీ క్రికెట్ టీమ్ తరపున పునీత్ సంఘ్వీలుకల్సి ప్రత్యేకంగా పత్రిక సంపాదకులు సంజయ్ ఉపాధ్యాయను శాలువాకప్పి ఘనంగా సత్కరించి మెమోంటోను అందజేశారు.

# యువ ప్రతిభావంతులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలి : రామకృష్ణారెడ్డి

నిజాంపేట్ మేజర్ న్యూస్ : యువ ప్రతిభావంతులు తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తమ మేకప్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా ఎంతో మందికి మేకప్ లో మెలకువలు అందించి స్వయం ఉపాధి పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని ఆర్కె మేకప్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం కెపిహెచ్బి కాలనీ లోని రెండవ ఫేస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్కె మేకప్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ను సినీనటి హిమజ ప్రారంభించారు. అనంతరం సంస్థ డైరెక్టర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన కోచింగుతో పాటు హాస్టల్ వసతితో అతితక్కువ ఫీజు ను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు.

